# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.08.07.2025.**

## <u>ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ నందు అదనంగా మరో రెండు డాగ్ కెనాల్స్ (రూమ్ లను) నిర్మించడానికి భూమి పూజ నిర్వహించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు</u>

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రముఖులు, వి.వి.ఐ.పి.లు మరియు ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత విషయంలో, వివిధ బందోబస్తులలో, నార్కోటిక్స్, నేర పరిశోధనలలో మరియు ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలలో బాగంగా ఎక్స్ప్లోజివ్స్ లను గుర్తించేందుకు తనిఖీలను నిర్వహించేందుకు శిక్షణ ఇచ్చిన డాగ్ లను ఉపయోగించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ సమీపంలోని డాగ్స్ కెనాల్ వద్ద ఆగస్టు నెలలో శిక్షణ పూర్తి చేసుకుని వస్తున్న రెండు డాగ్ ల కోసం అదనంగా మరో రెండు డాగ్ కెనాల్స్ లను నిర్మించడానికి ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితో పాటు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి. శ్రీ ఏ.బి.టి.ఎస్. ఉదయ రాణి ఐ.పి.ఎస్.గారు, సి.ఎస్.డబ్ల్యూ ఎస్.వి.డి.ప్రసాద్ ఏ.ఆర్. ఏ.డి.సి.పి. శ్రీ కె.కోటేశ్వర రావు గారు, ఎ.సి.పి. శ్రీ కృష్ణం రాజు గారు, ఎ.సి.పి.శ్రీ ప్రేమ్ కుమార్ గార్లు, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *